# అందరు మెచ్చిన - అబద్ధ ప్రవక్తలు, అబద్ధ బోధకులు

వారి ఫలముల వలన వారిని తెలిసికొందురు (మత్తయి 7:15-23). అబద్ధ ప్రవక్తల, అబద్ధ బోధకుల ఫలములలో తొలి ఫలమేనగా (1). "యావె" గ్రంధమునకు కొన్ని బోధలు కలిపి ప్రజలకు నచ్చేటట్లు బోధించుట - ఉదాహరణకు: 1 జనవరి - క్రొత్త సంవత్సరము, లెంట్, గుడ్ ఫ్రైడే (శిలువ వేయబడిన దినము), ఈస్టర్, ఆదివారము (పునరుద్ధాన దినము), శీతాకాలములో యేసు క్రీస్తు వారు పుట్టారని పండుగ మొదలగు వాటిని కలిపినారు. దేవుడు, ప్రభువు, ఆమేన్, పస్కా పండుగ, అన్యుల ఆచారాలు పాటించరాదు మొదలగు వాటిని తీసివేశారు (2 తిమోతి 4:1-4; లే.కా. 18:1-5; 1 పేతురు 4:1-5; ఎఫెసీ. 4:17-21; కొలొస్స. 2:8-22; గలతీ. 4:8-11; 1 కొరింథీ. 5:6-8; ద్వి.కా. 4:1-2; 12:32; ప్రకటన 22:18-19; 2 కొరింథీ. 2:17). (2). భిన్నమైన బోధలు బోధించుట అంటే రకరకాలైన అనుకూలమైన బోధలతో కుటంబాలను పాడుచేయుట (తీతు 1:10-16). (3). ధనాపేక్ష కోసం ప్రజలకు సంతోషము కలిగించే అనుకూలమైన బోధలను బోధించుట (1 థెస్సలో. 2:1-14; 2 తిమోతి 4:1-4; ప్రకటన 2:14). (4). ఏర్పరచబడిన ఇశ్రాయేలీయులకు అంటు కట్టబడుటంటే పస్కా పండుగను 7 రోజులు చేయుట కాదు (1 కొరింథీ. 5:6-8), మోషే వారి ప్రకారం, ప్రవక్తల ప్రకారం విశ్రాంతి దినమును పాటించుట కాదు (అపో.కా. 26:23; 24:13-15; ఎఫెసీ. 2:20; యెషయా 56:1-7). మొ.వి. అబద్ధ ప్రవక్తలంటే పేరు, ధనము కలిగియుండి అపొస్తలుల బోధను బోధించని వారు (మత్తయి 7:22-23; 24:23-24; ప్రకటన 13:12-18), అబద్ధ బోధకులంటే పేరు, ధనము లేకున్నా అపొస్తలుల బోధను బోధించని వారు (మార్కు 9:38-41).

**(1).** సమస్తమును పరిశీలించనివారు - అబద్ధ ప్రవక్తలు (1 థెస్సలో. 5:21; అపో.కా. 17:10-12), హనోకు వారు, ఏలీయా వారు సజీవులుగా పరలోకమునకు వెళ్ళలేదని ఋజువుచేసినను నమ్మని వారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (యూదా 10; 2 పేతురు 2:12; 2 తిమోతి 2:15; 1 కొరింథీ. 10:20-22; 2:10-15; 12:1-31; లూకా 8:17; పిలిప్పీ. 3:7-21; రోమా 11:22-23; అపో.కా. 13:40-52; 2 థెస్సలో. 2:8-12).ఋజువు www.yhwhcalendar49.com లో JEWISH HISTORY లో 86 నుండి 87వ పేజీలో చూడండి.

**(2).** ఏడేండ్లు మధ్య ఆకాశములో విందు, ఏడేండ్లు భూమిమీద శ్రమకాలమని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (మత్తయి 24:15-31= ప్రకటన 6:9-17; 7:14-17; 9:1-21; 12:1-17; 13:1-18; 14:12; 20:4-6; 1 కొరింథీ. 2:10-15; 12:1-31; లూకా 8:17; పిలిప్పీ. 3:7-21).

**(3).** పెండ్లికుమారుడు అనగా మెస్సియా వారు సంఘము కొరకు అనగా వధువు కొరకు రెండు జాములు (మొదటి జాము = 1886 నుండి 2011 వరకు; రెండవ జాము = 2011 నుండి 2136 వరకు) అనగా 250 లూనీ సోలార్ సంవత్సరములు ఆలస్యము చేశారని ఋజువుచేసినను అంగీకరించనివారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (యూదా 10; 2 పేతురు 2:12; న్యా.ప. 7:15-19).

**(4).** సినిమా పాటలు పాడే వారిచే "యావె" వారి పాటలను పాడించవచ్చని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (1 కొరింథీ. 10:20-22; ఎఫెసీ. 4:17-19; 1 థెస్సలో. 4:7; ద్వితీయోపదేశకాండం 12:1-5; ఎఫెసీ. 4:17-24; 1 పేతురు 4:1-19). సినిమా పాటలను కాపీ చేసి అదేవిధముగా పాటలు పాడి దేవుని (యావె వారిని) స్తుతించవచ్చని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (ద్వితీయోప. 12:1-5; ఎఫెసీ. 4:17-24).

**(5).** "యావె" (యెహోవా) వారు "యాషువ మెస్సియా" (యేసు క్రీస్తు) వారు ఒక్కరు కాదు వేరు వేరు అని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (ని.కా. 20:1-3 = 1 తిమోతి 3:16; యెషయా 43:9-12; 44:1-8; ప్రకటన 1;8-20; 22:1-5), ఇప్పటికి పరలోకమందు తండ్రి కుడి ప్రక్కన కుమారుడు ఆశీనుడై ఉన్నారని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (ని.కా. 20:1-3).

**వివరణ:** (a). దేవుని వాక్యం - ఛాయ గా వ్రాయబడినది (హెబ్రీయులకు 10:1).

(b). దేవుని వాక్యం - అలంకారము గా వ్రాయబడినది (గలతీ. 4:24-31).

(c). దేవుని వాక్యం - ఉపమానము గా వ్రాయబడినది (మత్తయి 13:10-15).

(d). దేవుని వాక్యం - మర్మము గా వ్రాయబడినది (1 కొరింథీ. 2:7-14; కొలొస్స. 2:1-7; ఎఫెసీ. 3:3)

(e). దేవుని వాక్యం - సామెత గా వ్రాయబడినది (యోహాను 16:25; ని.కా. 23:120-21).

(f). దేవుని వాక్యం - దృష్టాంతము గా వ్రాయబడినది (1 కొరింథీ. 10:11)

(g). దేవుని వాక్యం - స్పష్టము గా వ్రాయబడినది (ని.కా. 20:1-6; కీర్తనలు 119:140).

దేవుడు అభ్యంతర బండలను వేశారు (యిర్మీ 6:21; యెహెజ్కేలు 3:20; రోమా 9:33). కావున మీరు వాక్యమును సరిగా అర్థము చేసుకొనకపోతే నశించిపోతారు (1 తిమో 2:15; 1 పేతురు 2:8) ఏలయనగా యావె (యెహోవ) వారు "యేసు" వారు మాత్రమే (యెషయా 43:9-14; 44:8; మత్తయి 1:21; 1 తిమోతి 3:16). "యేసే - యెహోవ" అని గ్రహింపకపోతే - మీరు మీ పాపములలోనుండి చనిపోతారు (యోహాను 8:24; లూకా 10:22-22; 1 కొరింథీ. 2:7-10).

**(6).** 6260వ సంవత్సరము సాయంకాలం 6 గంటలనుండి 22 సెప్టెంబర్ ఎడి 2025 నాడు ప్రారంభమైనది, 3565వ సంవత్సరము సాయంకాలం 6 గంటలనుండి 19 మార్చ్ ఎడి 2026 నాడు ప్రారంభమగునని ఋజువు చేసినను నమ్మని వారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (1 కొరింథీ. 11:24-33). ఋజువు WWW.YHWHCALENDAR49.COM లో Yahweh's Clock లో 1174వ పేజీలో చూడండి.

**(7).** సూర్య, చంద్ర, తారలను 23 పిబ్రవరి 4234 బిసి సాయంకాలం 6 గంటలకు "యావె" వారు సృష్టించారని ఋజువుచేసినను నమ్మని వారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు. ఋజువులు WWW.YHWHCALENDAR49.COM లో Yahweh's Clock లో చూడండి.

### (8). అన్యులు సున్నతి పొందాలని బోధించే వారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (గలతీ. 1:6-10; లూకా 10:16).

**వివరణ:** మొదటిసారి జరిగిన సభలో కొర్నేలీ ఇంటివారికి సున్నతి చేయాలని నిర్ణయించలేదు - అపో.కా. 11:1-18. రెండవసారి జరిగిన సభలో కొర్నేలీ ఇంటివారికి సున్నతి చేయాలని నిర్ణయించలేదు - అపో.కా. 15:1-24. చదవండి 1 కొరింథీ. 7:19; గలతీ. 2:1-9; 5:2-12; 6:12-16; పిలిప్పీ. 3:1-3; కొలొస్స. 2:11. కావున అన్యులు సున్నతి పొందాలని బోధించే వారు - అబద్ధ ప్రవక్తలు (గలతీ. 1:6-10).

### (9). దేవుడు, ప్రభువు, ఆమేన్ అను పదాలను పలకరాదని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (గలతీ. 1:6-10; లూకా 10:16).

**వివరణ:** మోషే వారు, ప్రవక్తలు, అపొస్తలులు దేవుడు అనరాదని, ప్రభువు అనరాదని, ఆమేన్ అనరాదని బోధించలేదు (గలతీ. 1:6-10; లూకా 10:16). కావున దేవుడు, ప్రభువు, ఆమేన్ అను పదాలను పలకరాదని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (గలతీ. 1:6-10).

### (10). నెల వంకను చూసి నెల ప్రారంభ దినమును పాటించాలని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (గలతీ. 1:6-10; లూకా 10:16). "అధిక మాసము" ఆదారు నెల తర్వాత కలిపేవారు – అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (గలతీ. 1:6-10; లూకా 10:16).

**వివరణ:** నెల వంకను చూసి నెల ప్రారంభ దినమును పాటించాలని మోషే వారు, అపొస్తలులు, ప్రవక్తలు బోధించలేదు. బార్లీ వెన్నులు ముదరకపోతే "అధికమాసము" ను కలపాలని, సుమారు మార్చ్ 21 (స్ప్రింగ్

ఈక్వినాక్స్) కు ఇవతల లేక అవతల ఆబీబు నెల ప్రారంభము కావాలని తలంచుట సాతాను ప్రేరేపణ (గలతీ. 5:8). "ఏతానీమ్" నెల లేక "ఆబీబు" నెల లేక "అధికమాసం" ఎప్పుడు ప్రాంభమగునో తెలిపేది "యావె" వారి కేలెండర్ పార్ములా మాత్రమే. అందుకే 49 సంవత్సరములను ఏడేసి ఏండ్లుగా లెక్కించాలని వ్రాయబడినది (లేవీయకాండం 25:8-9). మా వెబ్సైటు లో చూడండి. కావున నెల వంకను చూచి నెల ప్రారంభ దినమును పాటించాలని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (లేవీయకాండము 25:8-9). "అధిక మాసము" ఆదారు నెల  తర్వాత కలిపేవారు – అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (గలతీ. 1:6-10).

**(11). "యావె" వారి నియామక కాలములను 49 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ననుసరించి లెక్కించని వారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (లేవీయకాండము 25:8-9).**

**వివరణ:** గ్రీకుల 19 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ననుసరించి లెక్కించి "యావె వారి నియామక కాలములను" పాటించాలని మోషే వారు, అపొస్తలులు, ప్రవక్తలు బోధించలేదు. కావున గ్రీకుల 19 - ఇయర్ సైకిల్ ప్రకారం, హనోకు క్యాలెండర్ ప్రకారము, లూనార్ సబ్బాత్ వారి క్యాలెండర్ ప్రకారం, హిందూ క్యాలెండర్ ప్రకారము "యావె వారి పండుగలను" లెక్కించే వారు అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు. "యావె" వారి నియామక కాలములను 49 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ ననుసరించి లెక్కించని వారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (లేవీయకాండము 25:8-9) ఏలయనగా 49 సంవత్సరములు లెక్కించాలని వ్రాయబడినది (లేవీయకాండము 25:8-9).

**(12).**  నీలి వర్ణముకు బదులుగా నీలి వర్ణము, దూమ్ర వర్ణము, ఎరుపు వర్ణము గల ఫ్రింజ్ (సూత్రము) ధరించాలని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (సంఖ్యాకాండము 15:37-41).

**వివరణ:** మోషే వారు, అపొస్తలులు, ప్రవక్తలు నీలి వర్ణముకు బదులుగా నీలి వర్ణము, దూమ్ర వర్ణము, ఎరుపు వర్ణము గల ఫ్రింజ్ (సూత్రము) ధరించాలని బోధించలేదు. కావున  నీలి వర్ణముకు బదులుగా నీలి వర్ణము, దూమ్ర వర్ణము, ఎరుపు వర్ణము గల ఫ్రింజ్ (సూత్రము) ధరించాలని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (సంఖ్యాకాండము 15:37-41).

**(13).**  "పురుషులు తల మీద ముసుగు లేక టోపీ లేక కిప్పా ధరించాలని బోధించే వారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (1 కొరింథీయులకు 11:1-16).

**వివరణ:** మోషే వారు, అపొస్తలులు, ప్రవక్తలు "పురుషులు తల మీద ముసుగు లేక టోపీ లేక కిప్పా ధరించాలని బోధించలేదు. కావున  "పురుషులు తల మీద ముసుగు లేక టోపీ లేక కిప్పా ధరించాలని బోధించే వారు - అబద్ధ ప్రవక్తలు (1 కొరింథీ. 11:1-16; 2 పేతురు 2:1-22; 1 యోహాను 4:1-6).

**(14).** "మారు మనస్సు" పొందని వారికి బాప్తిస్మము ఇచ్చేవారు, చిన్న పిల్లలకు బాప్తిస్మము ఇచ్చేవారు, చిలరింపు బాప్తిస్మము ఇచ్చేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (అపో.కా. 11:18).

**(15).** "యావె నామము, యాషువ మెస్సియా నామము" లోనికి బాప్తిస్మము ఇచ్చేవారు, తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామము లోనికి బాప్తిస్మము ఇచ్చేవారు - అబద్ధ బోధకులు (అపో.కా. 10:48).

**(16)**. బాప్తిస్మముకు ముందు మంగళ సూత్రం, చుట్లు, బొట్లు, గాజులు, పట్టీలు, సిగ్గు బిళ్ళలు, ఆభరణాలు మొ.వి తీసివేయాలని బోధించక, బాప్తిస్మము పొందిన కొన్ని సంవత్సరాలకు మంగళ సూత్రం, చుట్లు, బొట్లు, గాజులు, పట్టీలు, సిగ్గు బిళ్ళలు, ఆభరణాలు మొ.వి తీసివేయాలని బోధించే వారు - అబద్ధ ప్రవక్తలు మరియు అన్యుల ఆచారాలు పాటించవచ్చునని బోధించే వారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (1 థెస్సలో. 2:1-14; గలతీ. 2:1-10; 2 కొరింథీ. 2:17; 4:1-6; 2 తిమోతి 4:1-4; లేవీ.18:1-5; కొలొస్స. 2:8, 20-22; గలతీ. 4:8-11; ఎఫెసీ. 4:17-32; 1 పేతురు 4:1-5 మొ.వి.).

**(17).** ఎక్కువ ఖరీదు గల వస్త్రాలు దరించవచ్చని, తగు మాత్రము ఆభరణాలు ధరించవచ్చని, చిన్ని పచ్చబొట్లు వేచుకోవచ్చని, కొంచెం టాటూ వేచుకోవచ్చని బోధించే వారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (2 తిమోతి 2:19; 4:1-4 మొ.వి.).

**(18).** తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామములోనికి బాప్తిస్మము పొందాలని అని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (మత్తయి 28:19 X అపో.కా. 2:38; 10:48).

**(19).** ఎక్కువ కులాల వారు తాళి, ఆభరణాలు ధరించవచ్చని, ఖరీదైన వస్త్రాలు ధరించ వచ్చని, తక్కువ కులాల వారు తాళి, ఆభరణాలు, ఖరీదైన వస్త్రాలు ధరించరాదనీ బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు, ఎక్కువ కులాల వారు మలము తినే కోళ్లను, నాటు కోళ్లను తినవచ్చని, తక్కువ కులాల వారు మలము తినే కోళ్లను, నాటు కోళ్లను తినరాదని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (1 తిమోతి 2:9-12; 4:1-5; 2 తిమోతి 4:1-4; 1 కొరింథీ. 9:13). మాంసాహారులలో ఎక్కువ కులాల వారు ఆవు మాంసము నిషేధించ వచ్చని - మాంసాహారులలో తక్కువ కులాల వారు ఆవు మాంసము నిషేధించరాదని బోధించేవారు - అబద్ధ బోధకులు (2 తిమోతి 4:1-4).

**(20).** "మారు మనస్సు" పొంది, బాప్తిస్మము పొందిన స్త్రీలు మందిరములో ముసుగు వేసుకొనినా, ముసుగు వేసుకొనక పోయినా దేవుడు చూడడు నీతిని చూస్తాడు అని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (1 కొరింథీ. 11:1-16; 2 తిమోతి 3:15).

**(21).** స్త్రీలు మందిరంలో బోధించ వచ్చని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (1 తిమోతి 2:9-12; 1 కొరింథీ. 14:34-40). శిలువ గుర్తును మందిరములోను, మందిరము పైన తీసివేయని వారు అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (2 కొరింథీ. 2:17; 4:1-6).

**(22).** ఇశ్రాయేలు దేశములో పాటించే తప్పుడు కేలెండర్ ప్రకారం అనగ గ్రీకుల 19 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ లేక 50 - ఇయర్ లూనీ సోలార్ సైకిల్ "యావె" వారి నియామక కాలాలను పాటించాలని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (తీతు 1:10-16; 2 పేతురు 2:1-22; మీకా 4:1-2).

**(23).** క్రిస్టియన్ సర్టిఫికెట్ లేకున్న దేవుని రాజ్యమును పొందుతారని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (మత్తయి 10:32-33; 2 తిమోతి 2:12; 1 పేతురు 4:16). సృష్టికర్త వారు హవ్వ చెవులకు చిల్లులు పెట్టకపోయినా, ఆడపిల్లలు ముక్కుకు, చెవులకు చిల్లులతో జన్మించకపోయినా తల్లిదండ్రులు చిల్లులు పెట్టిస్తే పాపమూ కాదు, దానివల్ల నరక శిక్ష పొందరు అని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు/అబద్ధ బోధకులు (ప్రకటన 3:2; యాకోబు 2:9-11; 4:11; లూకా 19:27; 1 పేతురు 4:18).

**(24).** శీతాకాలంలో యేసుక్రీస్తు వారు జన్మించారని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (యూదా 10; 2 పేతురు 2:12), శీతాకాలంలో యేసుక్రీస్తు వారు శిలువ వేయబడలేదని బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (యోహాను 18:18), ఎండాకాలంలో యేసుక్రీస్తు వారు జన్మించారని ఋజువుచేసినను నమ్మనివారు అబద్ధ బోధకులు (అపో.కా. 13:41; యిర్మియా 40:10; 41:1 = లూకా 2:6; 1:1-33 మొ.వి). ఋజువులు WWW.APOSTOLICFOUNDATION.COMలో చూడండి - అపో.కా. 13:41 = మత్తయి 13:13-15; 2 థెస్సలో. 2:8-12; లూకా 19:41-42.

**(25).** హేబెలు ను కఈను చంపుసరికి వారి వయస్సు 120 సంవత్సరములని ఋజువుచేసినను అంగీకరించని వారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (అపో.కా. 13:41).

**(26).** సొలొమోను రాజు గారి పాలన 5వ సంవత్సరము నుండి సిద్కియా రాజు గారి పాలన 11వ సంవత్సరము వరకు ఉన్న సంవత్సరములు 490 సంవత్సరములని ఋజువుచేసినను అంగీకరించని

వారు - అబద్ధ బోధకులు. ఋజువులు WWW.YHWHCALENDAR49.COM లో JEWISH HISTORY లో 82వ పేజీ నుండి 95వ పేజీ వరకు చూడండి.

**(27).** హనోకు క్యాలెండర్, లూనార్ సబ్బాత్ క్యాలెండర్, వెలుగు క్యాలెండర్, గ్రీకు క్యాలెండర్, హిందు క్యాలెండర్ ప్రకారం "యావె" వారి నియామక కాలములను పాటించువారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (యూదా 10; 2 పేతురు 2:12).

**(28).** "అబ్రాహాము" వారికి ముసలి తనములో భార్య కావాలా అనియు, "ఇస్సాకు" వారికి మరణ భయమనియు, "యాకోబు" వారిని మోసగాడనియు (ఆదికాండము 27:24-30; లూకా 20:37-38), కేఫా వారిని .... వాడనియు బోధించేవారు - అబద్ధ ప్రవక్తలు లేక అబద్ధ బోధకులు (యూదా 10; 2 పేతురు 2:3, 2:12). ధర్మశాస్త్రము లోనుండి " దశమ భాగములు చెల్లించుటను కొట్టివేశారని (మత్తయి 23;23-24; లూకా 18:12; 22:21), పస్కా మొదలగు పండుగలను కొట్టివేశారని (1 కొరింథీ. 5:6-8), ప్రవక్తల బోధలను కొట్టివేశారని (అపో.కా. 26:23 = యెషయా 56:1-7), కొంచెము Toddy, వైన్ త్రాగుటను కొట్టివేశారని (లూకా 7:33-35 = 1 తిమోతి 5:23) - బోధించేవారు - అబద్ధ బోధకులు (యూదా 10; 2 పేతురు 2:12).

**(29). అంటు కట్టబడనవసరం మాకు లేదు - పాత నిబంధన కొట్టివేయబడినది** (రోమా 11:13-23; 2:1-29; 3:1-13, 31) అని బోధించేవారు - అబద్ధ బోధకులు (యూదా 10; 2 పేతురు 2:12).

**(30). దేవుడు పై రూపాన్ని చూడడు** మాకు లేఖనాలు తెలుసంటున్నారు - అబద్ధ బోధకులు (సంఖ్యాకాండము 16:1-50; గలతీ. 2:6; ద్వి.కా. 10:17; 1 సమూయేలు 16:7).

**సాతాను బోధలు - పిల్లలవి (2 కొరింథీ. 11:4, 13-15; మత్తయి 13:39; 23:31-39; 1 తిమోతి 4:1-2):**
అందరికి అనుకూలంగా - ఓ క్రొత్త ధర్మశాస్త్రం, ఓ క్రొత్త నిబంధన వ్రాస్తే మంచిదేమో! మారుమనస్సు లేనివారు బాప్తిస్మము పొందితే తప్పేంటి? ఆభరణాలు ధరిస్తే తప్పేంటి? అన్నీ తింటే తప్పేంటి? విశ్రాంతి దినమును పాటించకపోతే తప్పేంటి? విగ్రహాలకు అర్పించినవి తింటే తప్పేంటి? గెడ్డం మీసాలు గీస్తే తప్పేంటి (లే.కా. 19:27 = 1 కొరింథీ. 6:9-11 = 2 పేతురు 3:15-17)? అన్యుల చారాలు పాటిస్తే తప్పేంటి? ఆడంగితనమంటే గెడ్డం, మీసం గీయుట కాదంటున్నారు - అది వారి సంఘం బోధ, నీకు నొప్పేందుకు? దేవుని రూపానికి అనగా చెవులకు చిల్లులు పెట్ట వచ్చును, రిబ్కా వారి వలె గాజులు, ముక్కు కమ్మి ధరించవచ్చును (ఆదికాండము 24:22), ముక్కుకు చిల్లులు పెట్టవచ్చును (యెహెజ్కేలు 8:17) అది వారి సంఘం బోధ - ఇల్లు చేరడానికి ఏ రోడ్డెక్కితేనేమి చివరికి ఇల్లు చేరమా? తండ్రి (యెహోవా) కుమారుడు (యేసు క్రీస్తు) ఒక్కరైతే ఏమిటి? ఇద్దరైతే ఏమిటి? పరలోకంలో చూస్తుంగా కంగారెందుక? ఇవన్నీ వింటుంటే - ఎట్లా కట్టేది సంఘాన్ని? ఆభరణాలు ధరించ వద్దంటే మందిరానికి స్త్రీలు, ఆడపిల్లలు రారు (1 తిమోతి 2:9-10; 1 పేతురు 3:1-6), స్త్రీలు ప్రసంగించరాదంటే భర్త భయం లేని స్త్రీలకు - అస్సలుకే నచ్చదు (1 కొరింథీయులకు 14:34-40), మందిరంలో స్త్రీలు పువ్వులు పెట్టుకోరాదంటే, ముసుగు ధరించాలంటే - "అది జరగని పని" అంటారు (1 తిమోతి 2:9-12) - అందుకే ఎట్లా కట్టేది సంఘాన్ని? జనవరి ఫస్ట్ - క్రొత్త సంవత్సరం కాదు, ఆబీబు పస్టు - క్రొత్త సంవత్సరం అని దేవుని గ్రంధములో ఉంటే నమ్మేస్తామా? అంటున్నారు. ఋజువులకై గూగుల్ లో చూడమంటే - చూడమంటున్నారు (అపో.కా. 20:27; 13:40-41)? క్రిస్టమస్ ను ఎండాకాలంలో చేయాలంటే (మార్కు 9:38-40)ఋజువేదంటారు, ఋజువు చూపిస్తే ఇంతవరకు ఎందుకు దాచావంటారు? (1 పేతురు 5:8). లెంట్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, బర్త్ డే, మ్యారేజ్ డే, సమర్తి, శ్రీమంతం మొదలగు అన్యుల చారాలు పాటించవద్దంటే - అసలే వినరు (కొలొస్సయులకు 2:8. 20-22; గలతీ. 4:8-11; ఎఫెసీయులకు 4:17-24; 1 పేతురు 4:1-4) - ఎట్లా కట్టేది సంఘాన్ని? ఖండించి, గద్దిస్తే - ప్రక్కనున్న చర్చి కు పోతున్నారు (2 తిమోతి 3:16-17; 4:1-4, 16). పండుగలను పాటించాలంటే - అసలు ఊరుకోరు (లూకా 10:20; 1 కొరింథీ. 5:6-8; ఎఫెసీ. 2:20; అపో.కా. 26:23; మత్తయి 23:33-39). ఇవన్నీ తలచుకొంటే సంఘాన్ని అపొస్తలుల వలె కట్టలేము. అందుకే ప్రజలకు నచ్చింది బోధించేస్త (1 తిమోతి 4:1-2; 2 తిమోతి 4:1-4)? రోడ్డుమీదో, చెట్టు క్రిందో మందిరం కట్టేస్త (2 కొరింథీ. 11:4, 13-15; 1 తిమోతి 4:1-2; ప్రకటన 2:9; 3:9; మార్కు 9:37-40)!